# కథ

## "ఔనా! మనకు కంప్యూటర్లంటే ఏమిటో తెలీదు. పెద్దగా చదువుకోలేదు. మెట్రిక్కుగాళ్ళం. ఐనంతమాత్రాన ఉద్యోగాల్లోంచీ తీసేస్తారా? మనం మాత్రం బతకక్కర్లేదా?"

# చదువులాటరీ

పాతతరానికి చెందిన రాజమౌళి ప్రశ్నే కొద్దిగా మారి తన కొడుకు నుంచీ కూడా వస్తుందని వెంకట్రావు అనుకోలేదు ఆ క్షణాన.

రాజమౌళి అలా అడగటానికి కారణం వాళ్ల డిపార్టుమెంటుని ఆధునికీకరణ చేసి కంప్యూటర్లిచ్చారు. కంప్యూటర్లొచ్చాయి గాబట్టి పని తగ్గి చాలామంది సిబ్బంది సర్‌ప్లసయ్యారని మేనేజ్‌మెంటు నిర్ణయానికొచ్చి, వీఆరెస్ ప్రకటించింది. ఎన్నో వుద్యోగాల మీద వేటు పడబోతోంది.

అంతా గొడవ గొడవగా మాట్లాడుకుంటున్నారు. అన్ని గొంతుల మధ్యనుంచీ రాజమౌళి ప్రశ్న ప్రస్ఫుటంగా వినవచ్చి వెంకట్రావు చెవుల్ని తాకింది. అదింకా అతని మనసుని చేరలేదు.

వెంకట్రావు వుద్యోగం మీద కూడా వీఆరెస్ ప్రభావం వుంటుంది. అది రెండు రకాలుగా వుండచ్చు. కంప్యూటర్ హేండ్ కాదు గాబట్టి జాబ్ పోవచ్చు. అలా కాకపోతే ముగ్గురు నలుగురి పని ఒక్కడే చెయ్యాల్సి రావచ్చు. అప్పుడు నాకా టర్న్ ద పేజ్ అండ్ లెర్న్ ద వర్క్ తరహాలో నడిచిన పనికి ప్రూడెన్స్ అవసరమవచ్చు.

జీవనానికి మూలాధారమైన వుద్యోగం పోతున్నందుకు బాధ, వుద్యోగం పోయిన తర్వాత జీవితం ఎలా గడుస్తుందోననే భయం ఎంత తీవ్రంగా కలిగినా, దాదాపు యిరవయ్యేళ్ళుగా యినపచట్రంలా తనని బిగించి వుంచి ఎటూ ఏ విధంగానూ కదలడానికి అవకాశం లేకుండా చేసిన ఈ వుద్యోగం వదిలిపోతున్నందుకు అతనికి లోలోపల అనిర్వచనీయమైన సంతోషం కూడా కలిగింది.

అతనికి ఆలోచన వుంది. ఆలోచన మనిషిని సుఖపడనివ్వదు. అందరికీ భిన్నంగా వుండే దార్లోకి తోస్తుంది. అంతా వప్పుకున్న విషయాలని అతను అంత తేలిగ్గా వప్పుకోలేడు. ప్రకృతిలో స్వేచ్ఛగా తిరుగుతూ అందరూ అన్నీ అనుభవించగలిగే స్థాయి నుంచీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిధిని కుదించుకుని తనకి నచ్చని జీవనశైలిలో మరొకరి అవసరాలకి అనుగుణంగా బతకడాన్ని నాగరీకతని ఎలా అంటారో అతనికి ఒక్కనాటికీ అర్థమవదు.

వెంకట్రావు, అతని మేనేజరు ఒకే రోజుని ఉద్యోగంలో చేరారు మేనేజరుకి మూడుసార్లు ప్రమోషనొచ్చింది. అధికార పరిధి విస్తరించింది. పదేళ్ళ ప్రమోషనూ, యిరవయ్యేళ్ళ ప్రమోషనూ తీసుకున్నాక కూడా వెంకట్రావు మాత్రం క్లర్క్‌గానే పిలవబడుతున్నాడు. జీతంలో మార్పు లేదు పెద్దగా. అదే పని. అదే జవాబుదారీతనం. జీవితమన్నా వుద్యోగమన్నా విరక్తి పెరిగింది. అందుకే ఈ వీఆరెస్ ఆర్డర్స్‌గానీ యూనియన్ లీడర్లిచ్చిన స్ట్రైకు నోటీసుగానీ పెద్దగా కదిలించలేదు.

"ఏంట్రా వెంకట్! మాట్లాడవు? వున్న వుద్యోగం కాస్తా పోతే ఎలా?" రాజమౌళి రెట్టించి అడిగాడు.

నిర్వేదంగా నవ్వాడతను. "ఉద్యోగం వుండటానికీ పోవటానికీ పెద్దగా తేడా నాకు కనిపించడం లేదు. చావకుండా యింత తిండి పెడ్తోంది. అంతేగా?"

"అది కూడా పోతే ఎలా? బాధ్యతలో?"

"ఉద్యోగం చేసి ఎంత కూడబెట్టావేమిటి? జీతంలో బాధ్యతలు తీరుతాయంటున్నావు?" వెంకట్రావు గొంతులో కొద్దిపాటి వ్యంగ్యం.

రాజమౌళి చిన్నబుచ్చుకున్నాడు. "ఉద్యోగం వుందంటే కనీసం ఎవరైనా అప్పిస్తారు. చీటీలు పాడితే ష్యూరిటీ యిస్తారు" అన్నాడు.

వెంకట్రావు నవ్వేసాడు.

"కోపం తెచ్చుకోకు. నాకూ అగమ్యగోచరంగానే వుంది. అసలీ వుద్యోగంలో యిరుక్కున్నప్పట్నుంచీ యిలాగే వుంది. అందుకే యిప్పుడు కొత్తగా ఏమీ అనిపించడం లేదు. చేతికొచ్చే బొటాబొటీ జీతంతో యిద్దరు పిల్లల చదువు, ఆడపిల్ల పెళ్ళి ఎలాగా అని రోజూ చర్చించుకుని, ఎన్నో ప్లాన్‌లు వేసి వేసి అలిసిపోయాం నేనూ నా భార్యా. ఏదెలా రాసిపెట్టి వుంటే అలాగే జరుగుతుంది, మా చేతుల్లో ఏదీ లేదని నిర్ణయానికొచ్చాం" అన్నాడు.

వెనకాల ఎలాంటి ఆస్తులుగానీ, అండగానీ లేకుండా కేవలం వుద్యోగం మీదే ఆధారపడి బ్రతకడం ఆయుధం లేకుండా యుద్ధంలోకి దిగడం లాంటిది. రాజమౌళి నిట్టూర్చాడు. బ్రతుకు భారం భగవంతుడి మీద వేసి బతకడం ఈ దేశపు సంస్కృతి ప్రతివాడికీ నేర్పింది. కానీ పాపం పెరిగిపోతున్న ఈరోజుల్లో ఏ దేవుడు మాత్రం ఎంత భారాన్ని మోయగలడు?"

"ఈవేళ యింటర్మీడియెట్ రిజల్ట్సటగా" మాట మార్చాడు రాజమౌళి.

వెంకట్రావు తలూపాడు "మూడింటికి యింటర్నెట్‌లో వస్తాయి"

"నీ కొడుకు?"

"బాగానే రాసానన్నాడు"

"బిట్స్‌లో వస్తుందా?"

"రావాలనేగా, రెసిడెన్షియల్లో వేసాను. గంగారావు దగ్గర చీటీ సగానికే పాడి తీసుకోలేదా?"

"ఏమో! ఏం చదువులో మనని ఆర్పేస్తున్నాయి"

"వాడిమీదే నా ఆశలన్నీ. బిట్స్‌లోనైతే కేంపస్ యింటర్వ్యూలుంటాయి. అందులో వాడు నెగ్గుకు రాగలిగితే నేను వడ్డుని పడ్డట్టే. వాట్ యూ స్టడీడ్ అనేదానికన్నా వేర్ యూ స్టడీడ్ అనేది ముఖ్యం ఈరోజుల్లో."

వెంకట్రావు కొడుకు మీద పెట్టుకున్న ఆశలు తలుచుకుంటే కొద్దిగా భయం కలిగింది రాజమౌళికి. తల్లిదండ్రులు పిల్లల నుంచీ ఎప్పుడూ అతిగానే ఆశిస్తూ వుంటారు. పదిమంది పిల్లల్ని కని వాళ్ళందరికీ దారి చూపించాల్సిన బాధ్యత తన మీద వేసారు తన పేరెంట్సు. కొడుకు పెద్ద చదువు చదివి, డబ్బు యంత్రంగా మారి గట్టెక్కించాలని చూస్తున్నాడు వెంకట్రావు. ఎక్కడో అపశృతి.

★ ★ ★

ఆఫీసయ్యాక ఇంటర్నెట్ సెంటరుకేసి నడిచాడు వెంకట్రావు. అప్పటికే రిజల్ట్సొచ్చేసాయి. ప్రతి చోట్లా పిల్లలు ఈగల్లా ముసిరి వున్నారు. కొడుకు్కూడా అలాంటి గుంపులోనే ఎక్కడో వుండే వుంటాడనిపించి, తన ప్రయత్నాన్ని విరమించుకుని యిల్లు చేరాడు. అతనొచ్చిన పది నిముషాలకే ప్రసేన్ రిజల్టు చూసుకుని వచ్చాడు. ఆ కుర్రాడి ముఖంలో సంతోషం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఏదో అద్భుతాన్ని చూసినట్టున్నాడు.

"ఎయ్‌టీ సెవెన్ పర్సంట్ నాన్నా?" అన్నాడు గట్టిగా.

వెంకట్రావు ఆశించినది ఆ మార్కులు కాదు. అందుకే కొడుకు మాటల్ని తను సరిగా విన్నాడో లేదోనన్నే అనుమానం కలిగింది. ఇంతలోకే కళ్యాణి లోపల్నుంచీ అందుకుంది-

"ఎయ్‌టీ సెవెన్ పర్సంటా? సరిగ్గానే చూసుకున్నావా? చెప్పడానికి సిగ్గుగా లేదూ? ఏడాదికి యాభయ్యేసి వేలు..మా శక్తికి మించినదైనా రెస్‌లో వేసాం..చదివావా అసలు? లేక జల్సా చేసి వచ్చావా?" అంది ఆగ్రహంగా.

ప్రసేన్ ముఖంలోని ఆనందం వుఫ్‌మని ఆరిపోయింది. తల దించుకున్నాడు. వచ్చిన మార్కులు

ఎవరికీ గొప్ప కానీ వాళ్ళు పడిన కష్టానికవి సరిపోవు.

''ఫస్ట్‌క్లాస్ వస్తుందనుకున్నాను. ప ఫెలేస మార్కులొచ్చాయి. ఇంటరే ఇలా తగలబెడ్తే ఎంసెట్ ఎలా రాసావో! ఎమ్‌సెట్లో ఏ చెత్త ర్యాంకో వస్తే ఏ చెత్త కాలేజీలోనో వాడిచ్చే సీట్లో తీసుకుని పెట్టాల్సిందే!'' వెంకట్రావు అరిచిపడ్డాడు.

''దానికీ బోల్డన్ని ఫీజులు. ఇంతా చదివి వుద్యోగం వస్తుందో రాదో తెలీదు. ఎందర్ని చూడ్డంలేదు. నాలుగేళ్ళు చదివి రోడ్లు సర్వే చేస్తున్న వాళ్ళని?'' అంది కళ్యాణి.

ఇద్దరికీ అపనమ్మకంగా వుంది, ప్రసేన్‌కింత తక్కువ మార్కులొచ్చాయంటే. రెసిడెన్షియల్లో వేసాం- మిగిలిన మార్కులెలా వున్నా ఇంటర్లో బాగా వస్తాయని ఆశించారు. ఇద్దరూ నిర్విరామంగా ఒకరి తర్వాత ఒకరు తిడుతున్నారు తమ అసంతృప్తినీ ఆశాభంగాన్నీ ప్రకటిస్తున్నారు. కొద్దిసేపలాగే నిలబడి, ఆక్కడి నుంచీ వచ్చేసారు. వెనకే వెళ్ళింది రేణు.

''ఇలా చేసావేంట్రా తమ్ముడూ?'' అంది తన వంతుగా.

''ఏం చేసాను?'' కస్సుమన్నాడు ప్రసేన్ అప్పటికి వూపిరి పీల్చుకుని.

''నీకు మంచి మార్కులొస్తాయని ఎంతో ఆశపడ్డారు నాన్నగారు'' అంది.

అందులో యింకా ఎన్నో భావాలు. అమ్మానాన్నల ఆకాంక్షలని అర్థం చేసుకోలేదన్న మందలింపు. అతడు పెద్ద చదువు చదివి మంచి జీతంతో వుద్యోగం చేస్తే తండ్రి తనకి పెద్ద సంబంధం తెగలిగేవాడన్న స్పృహ నరనరాన్నా యింకి, అసహనం... ఇప్పుడెలాగన్న నిస్పృహ.


గెలుపుని గుర్తించకపోవటం ఓటమికన్నా ఘోరమైనది. ప్రసేన్‌కి యిది చాలా గొప్ప విజయం. ఆ విషయం యింట్లో వాళ్ళకెందుకు అర్థమవడం లేదో అతనికి తెలీడం లేదు. ఉక్రోషం తన్నుకొచ్చి వుడికిపోయి పెద్దగా అరిచాడు.

''ఏం మాట్లాడుతున్నారే మీరు? ఎయిటీసెవెన్ పర్సంటు మంచి మార్కులు కావా నాకవే ఎక్కువ. తెలుసునా? నాన్నకి యింటర్లో ఎన్నొచ్చాయి? ఫార్టీటూ పర్సంటు. అమ్మకి? గ్రేస్ మార్కులు కలిపితే పాసైంది.''

అతని గొంతు చిన్న దుఃఖపుజీరతో యిల్లంతా మార్మోగింది. ప్రళయం తర్వాతి ప్రశాంతతలా యిల్లంతా నిశ్శబ్దం పరుచుకుంది.

''అమ్మా నాన్నల్తోకాదు, నీతోటి పిల్లల్తో పోల్చుకో'' అనేసి యివతలికొచ్చింది రేణు. సున్నితంగా తాకింది ప్రసేన్ని ఆ దెబ్బ... యింకా సున్నితమైన చోట.

నిస్సత్తువగా మంచం మీద అడ్డంపడ్డాడు.





దిండులో ముఖం దాచుకున్నాడు. వెచ్చటి కన్నీటిధారలు దిండుని తడపడం తెలుస్తోంది. ఏడుస్తున్న శబ్దం బైటికి రాకుండా నిగ్రహించుకున్నాడు చాలా ప్రయత్నం పైన.

చిన్నప్పట్నుంచీ కూడా ప్రసేన్‌కి చదువంటే భయం. టీచర్లు చెప్పే పాఠాలు తలకెక్కేవి కాదు. పక్క పిల్లలు తేలిగ్గా నేర్చేసుకుని అప్పజెప్పే విషయాలు తలక్రిందులుగా తపస్సు చేసినా వచ్చేవి కాదు. రానందుకు టీచర్లు కొట్టేవారు. పనిష్మెంటిచ్చేవారు. దాంతో ఇంకాస్త భయం పెరిగింది. డిటెన్షన్ లేదు గాబట్టి టెన్త్ దాకా లాక్కొచ్చాడు. ఎంత చదివినా రాని చదువుని పరీక్షల ముందు మగప్ చేసి తాత్కాలికంగా మెదడులో వుంచుకుని పరీక్షలు గట్టెక్కే పద్ధతిని తనే కనిపెట్టుకున్నాడు. అలా బట్టీపట్టింది కూడా ఒక్కోసారి గుర్తురాక యిబ్బంది కలిగేది. అవకాశాల్నిబట్టి పక్కపిల్లల్ని అడిగి రాయడం, కాపీకొట్టడం స్టాండ్‌బైగా వుంచుకున్నాడు. ఎనభై పర్సెంటుతో ఎస్సెస్సీ దాటాడు. అవేవీ తన వొరిజినల్ మార్కులు కావని తెలుసు. పరీక్షా విధానాల్లో వుండే లోపాలు మంచి అవగాహనకి వచ్చినట్టే ఏదో ఒకలా మార్కులు తెచ్చుకోగలననే నమ్మకంతోటే తండ్రి చేరుస్తానంటే రెస్‌లో

ఎస్.శ్రీదేవి

చేరాడు. ఆయన కూడా ఆ మార్కులు చూసే ఆశపడ్డాడు. మంచి కాలేజీలో వేస్తే ఇంకా యింప్రూవ్ అవుతాడని.

★ ★ ★

''అన్నానికి లే. ఆ ఏడుపు ముందే వు డాలి. చదువుకుంటే బాగుపడతావని మా అ . మీ నాన్నని చూస్తున్నావుగా? చాలీచాలని ీతం. నువ్వలా కాకూడదనుకున్నాం. రాతలు గి ిదలు రాస్తుంటే బుద్ధులు భూములేలతాయా? ేనూ,

## సహజమే

**ప్రతి మగవాడి విజయం వెనుక ః క స్త్రీ మూర్తి ఉన్నట్టుగానే ప్రతి తన ుడి విజయం వెనుక తండ్రి పాత్ర ాలా ఉంటుంది. ఇది అందరికీ తెలిసిందే. 'అభి కెరీర్ విషయంలో నేను చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాను. ప్రతి ఫిల్మ్‌లో అత పెర్ ఫార్మెన్స్ చాలా బాగుంటోంది. ఐతే ఇప్పటివరకూ చెప్పుకోదగిన సక్సెస్ అభి షేక్ అకౌంట్‌లో నమోదు కాకపోయినా భవిష్యత్తులో అతని సినిమా జీవితం ః ాగానే ఉంటుంది' అంటున్నారు బిగ్ బి అమితాబ్. ఆత్మవిశ్వాసంతో ముందుకి సాగ ున్న అభి భవిష్యత్తులో మరిన్ని సక్సెస్‌లో ందరి దృష్టిలో పడతాడని అంటున్నాడు అమి తాబ్. కొడుకు గురించి అలాంటి లలు కనడం సహజమే కదా.**



మీ నాన్నా ఎలా టెన్తూ యింటరూ అనిపించు కున్నాం. బొటా బొటీ మార్కుల్లో పాసయ్యాం. నిజమే. మమ్మల్ని వరూ చదువుకొమ్మనలేదు. మా బాధ్యత మాకే ెలిసి, మాకున్న అవకాశాల్తో చదు వుకున్నాం. నీకు ా మాకూ మావాళ్ళు చేసివుంటే ఈరోజుని ఏ ్థ యిలో వుండేవాళ్ళమో..'' తల్లి మాటలకే కడు నిండిపోయింది ప్రసేన్‌కి. అన్నం తినాలనిపించలేద . కానీ తల్లి వూరుకోదని తెలిసి, ఎలాగో కంచం ుందు కూర్చుని లేచాడు. తిన్నా ననిపించాడు.

మళ్ళీ గదిలో ెచ్చి మంచం మీద వాలాడు. ఆలోచనలు..జ్ఞాపకాల సుడులు.

తండ్రి చేర్పి ాడని హాస్టల్లో చేరాడుగానీ ధ్యాసంతా యిం ిమీదే వుండేది. ఎన్నో ఏళ్ళుగా అలవాటుపడిన వాతావరణాన్ని వదిలిపెట్టి కొత్త వాతావరణంలో యిమడటం చాలా కష్టమనిపిం చేది. ఇంటిమీ బెంగగా వుండేది. వచ్చేముందు తండ్రి అననే అ ్నాడు.

''ఈ ఫీజులే నా శక్తికి మించినవి. ఊరికే వచ్చి వెళ్ళాలంటే కు రదు. బెంగా అదీ పెట్టుకోకుండా శ్రద్ధ పెట్టి చదు ు. నా వీలునిబట్టి నేనో అమ్మో వచ్చి చూస్తాం'' అని.

హోమ్‌సిక్ ీడేస్‌కోసం ఎదురుచూపు..అద య్యాక కాస్త స్థి ంతపడ్డాడు. ఇదంతా ఒక రకమైన బాధైతే చదువు ురో రకం బాధ.

మొదట్లో అ దర్నీ కలిపి చదివించేవారు. ఆ పద్ధతి తనకి ందరగోళంగా వుండేది. తెలివైన పిల్లలు చకచకా ేర్చుకుంటుంటే తను అయోమ యంలో పడేవా . మొదటి టెస్టయ్యాక గ్రేడింగ్ జరిగింది. తన ఎబౌ ఏవరేజి పిల్లల గ్రూపులో వేసారు.

ఇంటలెక్చువ ్ మెరిటోరియస్ బేచ్‌కి చెప్పే వారు. వాళ్ళు ెప్పేవారు, వీళ్ళు గ్రహించేవారు. అదొక అద్భుత ైన ప్రక్రియ. తమకి వేరే లెక్చర ర్సుండేవాళ్ళు. ాళ్ళు పదే పదే చెప్పిందే చెప్తూ చది విందే చదివిసు బాగా డ్రిల్లింగ్ చేయించేవారు. యూనిట్ టె ్టులో పోర్షన్ తక్కువుంటుంది గాబట్టి బాగానే, ట్టీ పట్టేవాడు. క్వార్టర్లీ హాఫియర్లీ ఎగ్జామ్స్‌లో ఆ బడేవాడు. యూనిట్ టెస్ట్ల మార్కులు చు ి తండ్రి సంతోషించేవాడు. మిగి లిన మార్కులు చూసి ''బాగా చదవాలి ఇంకా చద వాలి'' అనేవా .

చదువు!

చక్కటి స్కూల్లో మంచి పునాదిమీద మొదలు పెట్టిన పిల్లలకీ తనకీ ప్రస్ఫుటమైన తేడా కనిపిం చేది. వాళ్ళు కా ్సెప్చువల్ రీడింగ్‌కి ఎక్కువ ప్రాధాన్య తనిచ్చేవారు. ి వి, గ్రహించి, తిరిగిరాయటం... కష్టపడకుండా ాప్ రేంకులొచ్చేవి. తనకలాంటి పునాది లేదు. ారాత్రాలు చదువే!

ఇంటర్ పరీ ్లో కాపీకొడ్తూ రెండుసార్లు పట్టు బడ్డాడు. డిబార్ చేస్తానని బెదిరించి వదిలేసాడు యిన్విజిలేటరు. పక్క స్టూడెంట్స్‌ని అడిగితే డిస్టర్బ్ చెయ్యద్దని చెప్పారు.

వెరసి..ఎయిటీ సెవెన్.

ఐతే, యిప్పుడు తన భవిష్యత్తేంటి?

★ ★ ★

సరిగ్గా యిదే ప్రశ్నని వెంకట్రావు కూడా వేసుకు న్నాడు.

కొడుకునేం చెయ్యాలి?

క్లర్క్‌గా యిరవై రెండేళ్ళ సర్వీస్ చేసి, ఆ పోస్ట్‌లో వుండే న్యూనతని గుర్తించి, ప్రసేన్ తనలా కారాద నుకున్నాడు. ఇంజనీరు కావాలని కలలుగన్నాడు. ఐతే తను గుర్తించని విషయం ఒకటుంది. అది తనకి ముందూ, తర్వాత కూడా తనలాగే ఎందరో అలాంటి కలలుకన్నారు. పిల్లలంతా యింజనీర్లయ్యే ప్రక్రియ మొదలైంది. అందరికీ విద్య స్థాయి నుంచీ అందరికీ ప్రొఫెషనల్ విద్య స్థాయికి సమాజం ఎది గిపోయింది. వీధికో యింజనీరింగ్ కాలేజీ.. ఏడా దికో రెండు లక్షల మంది యింజనీర్లు అందరూ ఎక్కితే అది అందలమవదు. పబ్లిక్ బస్సవుతుంది. దిగి మళ్ళీ ఎవరిదార్లో వాళ్ళకి వెతుకులాట. ఈ రేస్‌లో కొడుకు వెనకబడి వున్నాడు. ఎలా?

★ ★ ★

''ఏం చేద్దామనుకుంటున్నావురా?'' ఇంటర్ రిజల్ట్సొచ్చిన రెండు రోజులకి కొడుకుతో మొదటి సారి మాట్లాడాడు వెంకట్రావు. ఇంకా కోపం తగ్గ లేదు. అన్ని అవకాశాలూ కల్పించినా ఆశించినన్ని మార్కులు తెచ్చుకోలేకపోవటానికి గల కారణం దొరకలేదు.

ఈ రెండ్రోజుల నిరాదరణతో ప్రసేన్ కూడా సమస్యని బాగా మధించాడు. అందుకే నిదానంగా అన్నాడు.

''చదువంటే ఏమిటో అర్థమైంది నాన్నా! బట్టీప ట్టడం, కాపీకొట్టడం, మార్కులు తెచ్చుకోవడం కాదు. చదివే విషయం పట్ల అవగాహన వుండాలి. అలా కాన్సెప్ట్ అర్థం చేసుకుని చదివి నూటికి నూరు మార్కులు తెచ్చుకునే వాళ్ళు ఒకరో యిద్దరో వుంటారు.

నాలాంటి వాళ్ళు నూటికి తొంభైమందికి పైనే. మీరు నూటికి నూరు తెచ్చుకునే వాళ్ళని మాత్రమే చూస్తున్నారు.

ఐఐటీ, బిట్స్, ఎయిమ్స్, జిప్‌మర్‌లాంటి సంస్థలు తప్ప, అందులో కోర్సులు చెయ్యడం తప్ప మార్గాంతరం లేదా నాన్నా? ఎందరికి అందులో ప్రవేశం దొరుకుతుంది? దొరకని వాళ్ళు? నేనంటే సరే, ఎయిటీ సెవెన్ పర్సంటే. నైంటీఫైవ్ దాకా లాక్కొచ్చిన వాళ్ళ పరిస్థితి కూడా అగమ్యగోచరంగానే వుంది. మీరన్న కోర్సుల్లో రాక పోతే..ఎమ్‌సెట్, ట్రిపుల్‌యీల్లో మంచి రేంకులు రాకపోతే ఈ మార్కులు దండగేనా? నాకింకే అర్థ

రేటివ్ లేదా'' అడిగాడు.

వెంకట్రావు చకితుడై చూసాడు. ఎక్కడో చురుక్కుమంది. తనూ భార్యా కూడా చదువుల్లో పూరే. చదవటమంటే ఏదో ఒకలా పరీక్షలు గట్టెక్కడం. కాన్సెప్ట్యువల్ రీడింగ్ గురించి తన తెలుసు.

కానీ ఆ కోణంలోంచీ చెప్పే స్కూళ్ళెన్ని? టీచర్లెందరు? ప్రసేన్‌కి మార్కులు రాలేదని తను బాధపడ్తున్నాడుగానీ రాకపోతే ఏం చెయ్యాలని ఆలోచించడం లేదు. ఎవరో పిల్లలకి అద్భుతమైన మార్కులొచ్చాయి. కాకతాళీయంగానే రావచ్చు వాళ్ళ కృషీ, తెలివితేటలవల్లే రావచ్చు. కారణాలు అప్రస్తుతం. వాళ్ళలాగే తన కొడుక్కీ రావాలనుకున్నాడు. రాలేదు. అవకాశం కలిసిరాక పోవచ్చు. వాడి తెలివి యింతే కావచ్చు. కారణాలు యిక్కడ అప్రస్తుతమే. వీడికూడా ఏదో ఒక భవిష్యత్తు కల్పించాలి కదా?

రాజమౌళి ప్రశ్న... మనం మాత్రం బతకట్లేదా? అని అది గుర్తొచ్చింది. దాని లోతు అర్థమైంది. దాని వాడి తెలిసింది.

ఒక్కసారి అతన్ని చూసి రావాలనిపించింది. తమ వుద్యోగాలు పోబోతున్నాయి. తను దానికి పెద్దగా చలించలేదు. దాని తీవ్రత యిప్పుడు తెలిసింది.

దిగ్గుమని లేచి నిల్చున్నాడు. ఈ రెండు రోజులుగా ఆఫీసులో గొడవ గొడవగా వుంది. స్ట్రైకు నోటీసులు. ధర్నాలు. ఉన్నఫళంగా రాజమౌళిని చూసి రావాలనిపించింది.

''మమ్మల్ని ఏ వర్కు చెయ్యమంటే అది చేసేం. ఇన్నాళ్ళూ ప్రొడక్టివిటీ లేని వర్కు చేయించుకున్నారు. ఇప్పుడేమో నష్టాలొస్తున్నాయని మమ్మల్ని యింటికి పంపేస్తే ఎలా? నిర్ణయాలు మీవీ, ఫలితాలు మావీనా?'' అని నిలదీసి మేనేజర్ని అడిగిన రాజమౌళిని-

కొడుక్కి ఎటూ జవాబివ్వకుండా ''ఇప్పుడే వస్తాను'' అని ఆఫీసుకేసి దారితీసాడు. ముందు రోజు ధర్నా. ఆరోజునించీ స్ట్రైకు. ఆఫీసు ముందు టెంటువేసి వుంది. రాజమౌళిని వెతుక్కుంటూ వెళ్ళాడు. పదిమంది మధ్యని నిలబడి పెద్దగా మాట్లాడుతున్న అతను దూరాన్నించే వెంకట్రావుని చూసి, ఎదురొచ్చాడు. అతనికెందుకో వెంకట్రావుని చూస్తే అభిమానం.

''ఈవేళ నుంచీ స్ట్రైకు'' అన్నాడు. తెలుసన్నట్టు తలూపాడు వెంకట్రావు.

''ఏదో సాధిస్తామని కాదు. మన ఒక్కరి సమస్యా, మన ఒక్క తరానికి చెందిన సమస్యా కాదు. మన ప్రతిఘటన మేనేజిమెంటుకి తెలియాలి'' అన్నాడు.

దానికీ తలూపాడు వెంకట్రావు. రాజమౌళి అతని ముఖంలోకి చూసి అర్థమైనట్టు నవ్వాడు.

''కొడుక్కి తక్కువ మార్కులొచ్చాయని బాధపడ్తున్నావా?'' అడిగాడు ఓదార్పుగా భుజం తడుతూ. జేబులోంచి సిగరెట్ పేకెట్ తీసి తనొకటి వెలిగించుకుని అతనికొకటి యిచ్చాడు.

తనకీ, ప్రసేన్‌కీ అంతకు ముందు జరిగిన సంభాషణ చెప్పాడు వెంకట్రావు. ''వాడి భవిష్యత్తేంటో అర్థం కాకుండా వుంది. చదివి వుద్ధరిస్తాడనుకున్నాను'' అన్నాడు ఆవేదనగా.

''చాలామంది తల్లిదండ్రులు చేసే తప్పే నువ్వూ చేసావు''

''అవకాశం లేక ఎంతోమంది వెనకబడ్తున్నారు. నేను వాడికి కల్పించడం తప్పా?''

''పరీక్షల్లో వచ్చే మార్కులు కేవలం పిల్లల తెలివితేటల మీదే వస్తాయా? ఏది మేధావులెవరూ వప్పుకోని సత్యం''

''కానీ, పిల్లల భవిష్యత్తు నిర్ణయింపబడేది వాటి ఆధారంగానేగా?''

''రూపాయి పెట్టి లాటరీ టిక్కెట్టు కొనడాన్ని అనైతికంగా భావించే మన మధ్యతరగతి వాళ్ళం పిల్లలని చదువుల పందెంలోకి నెట్టి కాయ్ రాజా కాయ్ అని లక్షలు కుమ్మరిస్తున్నాం.''

ఛెళ్ళుమని చరిచినట్లైంది వెంకట్రావుకి. ఇది గేంబ్లింగ్, లాటరీ కాకపోతే మరేమిటి? ఎవరో అందలం ఎక్కారని దాన్నందుకోవడానికి ప్రతివాళ్ళూ ప్రయత్నిస్తే తొక్కిసలాట తప్పించి యింకేమీ వుండదు. పైగా అందలం ఎక్కినవాడి విజయం విలువ పెరుగుతుంది. కొందరు ఇండస్ట్రియలిస్టులు వ్యాపారస్తులు కలిసి కార్పొరేట్ కాలేజీలు పెడ్తున్నారు.

తనలాంటివాళ్ళు వేలు గుమ్మరించి పిల్లల్ని చేర్పిస్తున్నారు. ఇంతమందిలో ఒకరిద్దర్ని వాళ్ళు తీసుకుని పాతికలూ యాభైలూ జీతాలిస్తున్నారు. ఆ డబ్బెవరిది? తమదే. అంటే లక్షమంది లాటరీ టిక్కెట్లు కొంటే ఒకరికి జాక్‌పాట్ తగలడం లాంటిది. ఇంతకాలం ఎందుకు ఆలోచించలేకపోయాడు.

''టెన్త్ పాసయ్యేసరికి నేనో వుద్యోగం చూసుకోవలసిన పరిస్థితి ఏర్పడిపోయింది మా యింట్లో. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో పేరు రిజిస్టర్ చేయించుకున్నాను. గవర్నమెంట్ వుద్యోగాలకి వయసు లేదు. ఎప్పుడెప్పుడు పద్దెనిమిది నిండుతాయని ఎదురుచూసాను. ఎన్ని వుద్యోగాలు అప్పుడు? పోస్టల్, టెలికం, రైల్వే, ఎల్లైసీ..బోల్డన్ని క్లరికల్ పోస్టులు. తేల్గ్గా వచ్చేవి. ఇప్పుడేవీ అలాంటి అవకాశాలు?..ఎలారా బతకడం?'' రాజమౌళి ఇంకా ఏదో అంటూనే వున్నాడు. వెంకట్రావు అడుగులు టెంట్‌వైపు దారితీ

సాయి. అక్కడ ఎంతోమంది తన సహోద్యోగులు...అప్పటిదాకా కొడుకు భవిష్యత్తొక్కటే అగమ్యగోచరంగా అనిపించింది. కానీ యిప్పుడు తనది కూడా అలానే వుందని అర్థమైంది.

## కమల్ ఇష్టాలు

ఒకేరకం సినిమాలు ఎవరికైనా చాలా ఇబ్బందిగా ఉంటాయి. డిఫరెంట్ సినిమాలు తీయడంలో, వాటిలో అంతకంటే విభిన్నంగా నటించడంలో కమల్‌హాసన్ ప్రత్యేకత అని చెప్పవచ్చు. తమిళంలో మరిదున యాగం చిత్రాన్ని నిర్మిస్తున్న కమల్‌హాసన్ రిస్క్ చేయడం తనకిష్టం అంటున్నారు. 'తమిళ చిత్రాలు మిగతా వాటితో పోలిస్తే కొంచెం ఫర్వాలేదు. ఇక్కడ సక్సెస్ ఇవ్వకపోయినా నిర్మాత, దర్శకుల కృషిని గుర్తిస్తారు. ఇంతకుముందు నేను తీసిన 'నలదమయంతి' చిత్రం ఇలాంటి విజయాన్నే నమోదుచేసింది. ఇప్పుడు ఈ చిత్రం కూడా నాకు ఎలాంటి ఇబ్బంది కలిగించదు. కొత్తదనంతో కూడిన చిత్రమిది' అంటున్న కమల్ త్వరలో తమిళ, హిందీ భాషల్లో ఓ కామెడీ చిత్రం తీయాలనుందంటున్నారు.

